సహకార సంఘాన్ని సందర్శించిన హిమాచల్ బృందం

హిమాచల్ ప్రదేశ్ అపెక్స్ బ్యాంకు బృందంతో డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య

తుర్కయాంజాల్, ఫిబ్రవరి 19: సహకార విద్య, శిక్షణలో భాగంగా హిమాచల్‌ప్రదేశ్ అపెక్స్ బ్యాంకు అధ్యక్షుడు, డైరెక్టర్లు, పలువురు సిబ్బంది బుధవారం తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు సంఘం అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యను కలిసి రైతుల కోసం చేస్తున్న అభివృద్ధి పనులు, సేవలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంఘం పరిధిలోని బీఎన్ రెడ్డి, కొహెడ శాఖలను సందర్శించారు. కొహెడలో నిర్మించిన గోదాములను పరిశీలించారు. సంఘం పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను చూసి చైర్మన్ సత్తయ్యను వారు అభినందించారు. కార్యక్రమంలో డీసీసీబీ ఏజీఎం శైలజ, ఫ్యాకల్టీ సీటీఐ గౌతమ్, హిమాచల్ ప్రదేశ్ బృందం సభ్యులు జీబీ శర్మ, శక్తిచందు ఠాకూర్, ప్రేమ్ కంషల్, తుర్కయాంజాల్ రైతుసేవా సహకార సంఘం కార్యదర్శి రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్‌బెడ్ రూం ఇండ్లను కేటాయించాలి

ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ అజీమ్‌కు వినతిపత్రం ఇస్తున్న డబుల్‌బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులు

మంచాల, ఫిబ్రవరి 19 : మండల పరిధిలోని లింగంపల్లి, నోములు, మంచాల గ్రామాలకు చెందిన 96 మంది ఎస్సీ, బీసీ, మైనార్టీలకు చెందిన లబ్ధిదారులకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్‌బెడ్ రూం ఇండ్లు కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఇవ్వలేదని మాదిగ జేఏసీ నాయకుడు కంబాలపల్లి భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సూపరింటెండెంట్ అజీమ్‌కు అందజేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేత

విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేసిన రాఘవేందర్‌రెడ్డి

తుర్కయాంజాల్, ఫిబ్రవరి 19 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కొహెడలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ రాఘవేందర్ రెడ్డి రూ.30వేల విలువ చేసే క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతనిస్తే మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం తిరుపతి బాయి, ఉపాధ్యాయులు దన్నె రాజు, లక్ష్మణ్, గోపాల్‌రెడ్డి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో గ్రామాల అభివృద్ధి భేష్

బిహార్ రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధుల అభినందన

బిహార్ రాష్ట్రానికి చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులతో కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్, ఫిబ్రవరి 19 : బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన పల్లెప్రగతితో తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలు, పల్లెలు అభివృద్ధి సాధించినట్లు బిహార్ రాష్ట్రానికి చెందిన ప్రతినిధులు అభినందించారు. రాజేంద్రనగర్‌లోని జాతీయ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థలో నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాల్లో, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఐఆర్డీపీఆర్‌లో బిహార్ రాష్ట్రానికి చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆయన ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గత ఐదేండ్లలో తెలంగాణ గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరంతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన వారికి తెలియజేశారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, ఇంకుడు గుంతులు, మరుగుదొడ్ల నిర్వహణ, తడి-పొడి చెత్తను వేరు చేసే విధానం, పల్లెప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠదామం, గ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరుల పెంపు తదితర అంశాలను వారికి లక్ష్మీనర్సింహారెడ్డి వివరించారు. ఆరోగ్యకర, స్వచ్ఛమైన గ్రామాలను తీర్చిదిద్దడంలో ప్రజలు భాగస్వాములు ఉండాలనే ఉద్దేశంతో, ప్రజలందరితో చర్చించి సమష్టి నిర్ణయాలు తీసుకోవడంతోనే గ్రామాలు అభివృద్ధి సాధించాయని తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకుడు ఉపేందర్, బిహార్ రాష్ట్ర ప్రతినిధులు ముకేశ్‌సింగ్, స్మితావర్మ, సంజయ్‌కుమార్, ఊర్మిలాదేవి, అధికారులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహపూరిత వాతావరణం

విజేతలకు బహుమతితోపాటు నగదును అందజేస్తున్న మురళీకృష్ణయాదవ్

కొందుర్గు, ఫిబ్రవరి 19 : క్రీడలతో యువతలో స్నేహపూరిత వాతావరణం పెంపొందుతుందని బీఆర్ఎస్ యువ నాయకులు మురళీకృష్ణయాదవ్ అన్నారు. చౌదరిగూ డమండలంలోని వీరన్నపేటలో కొనసాగుతున్న క్రికెట్ టోర్నీ ముగింపు వేడుకల్లో మురళీకృష్ణ యాదవ్ పాల్గొని మాట్లాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అందజేసిన రూ.30వేలను విజేతలకు అందజేశారు. కార్యక్రమంలో చౌదరిగూడ, కొందుర్గు మండలాల అధ్యక్షులు హఫీస్, శ్రీధర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, నాయకులు రాములు, సత్యప్రమోద్, జబ్బార్, వెంకటేశ్, రవియాదవ్, రెడ్డి నర్సింహులు, పద్మారం మాణయ్య, రాములు, గౌస్, గణేశ్, పాండు, రమేశ్, వెంకట్‌రాములు, సలీం, జహంగీర్, మొగులయ్య, నర్సింహులు, అమీర్, నరేశ్, సత్యం, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సీఐగా వేణుగోపాల్‌రావు

మాడ్గుల, ఫిబ్రవరి 19 : మాడ్గుల నూతన సీఐగా వేణుగోపాల్ రావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాడ్గుల మండల నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలోని తిరుపతి రెడ్డి, అంజయ్య, వెంకటేశ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలు మెరుగ్గా ఉండాలి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 : గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగ్గా వైద్యసేవలు, టీకాలు అందించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి ఫిబా, ఎంసీహెచ్‌పీ డాక్టర్ పూనమ్, జిల్లా ఇమ్యునైజేషన్ కోఆర్డినేటర్ అనిల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భిణులకు ఐరన్, కాల్షియం, మాత్రలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎలిమినేడు వైద్యాధికారిణి మంజు, వాణి, తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా అధికారుల రాక

కేశంపేట, ఫిబ్రవరి 19 : మహిళా సమాఖ్య కార్యాలయానికి గురువారం డీపీఎం నర్సింహులు, ఐబీడీపీఎం స్వర్ణలత వస్తున్నట్లు ఏపీఎం భగవంతు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేశంపేట మహిళా సమాఖ్య కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఆహారం, పౌష్టికాహారం, ఆరోగ్యం, వాష్ అంశాలపై అవగాహన ఉంటుందని పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్లు, బుక్ కీపర్లు హాజరుకావాలని, ప్రతి గ్రామం నుంచి ముగ్గురికి తగ్గకుండా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రంగరాజన్‌కు వైఎస్ జగన్ సంఘీభావం



అర్చకుడు రంగరాజన్‌ను ఫోన్‌లో పరామర్శిస్తున్న ఏపీ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి

మొయినాబాద్, ఫిబ్రవరి 19 : చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు సీఎస్ రంగరాజన్‌ను ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోన్ ద్వారా సంఘీభావం తెలిపారు. దాడికి సంబంధించి తెలుసుకుని, వైఎస్సార్‌సీపీ మద్దతు సంపూర్ణంగా ఉంటుందని జగన్మోహన్‌రెడ్డి చెప్పారు. రంగరాజన్ మీద జరిగిన దాడిని తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నేత కొండ జాన్ రాఘవరెడ్డి బుధవారం చిలుకూరు బాలాజీ ఆలయంలో అర్చకులు రంగరాజన్ ఇంటికి చేరుకుని పరామర్శించారు. జాన్‌రాఘవరెడ్డి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఫోన్ చేసి అర్చకులు రంగరాజన్‌కు ఇవ్వడంతో ఫోన్ ద్వారా ఆయన పరామర్శించారు. దాడికి సంబంధించిన వివరాలను తెలిపారు. రామరాజ్యం పేరుతో 26 మంది మూకుమ్మడిగా వచ్చి 40 నిమిషాలు తమతో వాగ్వాదానికి దిగి దాడి చేశారని తెలిపారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ రాధిక, రాఘవేందర్ దంపతులను సన్మానిస్తున్న వివిధ గ్రామాలకు చెందిన విజయ పాల సొసైటీ అధ్యక్షులు

కడ్తాల్, ఫిబ్రవరి 19 : అంకితభావంతో పని చేసే ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చేగూరి మహేశ్ అన్నారు. మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రంలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న రాధిక... రావిరాలలో ఉన్న విజయ మెగా డెయిరీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీడ్కోలు సభలో, వివిధ గ్రామాలకు చెందిన పాల సొసైటీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్యోగులకు బదిలీలు సహజమని తెలిపారు. పాలశీతలీకరణ కేంద్రం ఉన్నతికి ఆమె విశేషంగా కృషి చేశారని కొనియాడారు. అనంతరం రాధిక, రాఘవేందర్ దంపతులను నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో పాల సొసైటీ అధ్యక్షులు రామకృష్ణ, మోహన్‌రెడ్డి, రంగయ్య, శ్రీనివాస్, నర్సింహా, అశోక్, శ్రీశైలం, నగేశ్, కృష్ణయ్య, వెంకటేశ్, నాయకులు, పాడి రైతులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సాయం

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న చైర్మన్ భరత్‌కుమార్ యాదవ్

అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 19 : బాటసింగారం రైతు సేవా సహకార సంఘంలో సభ్యులైన రైతులు మరణిస్తే వారి కుటుంబాలకు సంఘం తరపున రూ. 25వేల ఆర్థిక సాయం అందజేస్తున్నామని చైర్మన్ చేగూరి భరత్‌కుమార్ యాదవ్ తెలిపారు. అనాజ్‌పూర్‌కుచెందిన ఏర్పుల చిన్నరంగయ్య ఈ నెల 12న మృతి చెందాడు. ఆయన భార్య ఏర్పుల యాదమ్మకు మండల కేంద్రంలోని సంఘం ప్రధాన కార్యాలయంలో రూ. 25వేల ఆర్థిక సాయాన్ని చైర్మన్ చేగూరి భరత్‌కుమార్ యాదవ్ బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్‌చైర్మన్ సతీశ్‌కుమార్‌గౌడ్, నాయకులు జంగమయ్యయాదవ్, మేనేజర్ ఐలేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ తాలుకా నూతన కమిటీ ఎన్నిక

ఎస్ఎఫ్ఐ తాలుకా నూతన కమిటీ సభ్యులతో జిల్లా అధ్యక్షుడు ప్రణయ్

షాద్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 19: ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ తాలుకా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు ప్రణయ్ తెలిపారు. తాలుకా కమిటీ అధ్యక్షుడిగా ఆర్తిక్, ఉపాధ్యక్షులుగా సుమైర్, శివశంకర్, సాగర్, కార్యదర్శిగా శ్రీకాంత్, సహాయ కార్యదర్శులుగా ఓంకార్, శివసాయి, గిరిధర్, సభ్యులుగా యశ్వంత్, ఆదిల్, ఆఫ్సన్, సల్మాన్, నెహ్రూ, వినయ్, అశోక్, సమ్మిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

నిర్దవెల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కేశంపేట, ఫిబ్రవరి 19 : మండలంలోని నిర్దవెల్లిలో సీసీ రోడ్డు పనులను మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్ బుధవారం ప్రారంభించారు. గ్రామంలో సీఆర్ఆర్ నిధులు రూ.5లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీశైలం, ఆమేర్, అరుణమ్మ, మల్లయ్య, దిద్దెల ముత్యాలు, దిద్దెల జంగయ్య, ఆకుల రామకృష్ణ, ఖాజాపాషా, సిలివేరు చంద్రయ్య, జంగేశ్, బైండ్ల నర్సింహ, బోడ మల్లేశ్, నసీర్, యాదయ్య, దిద్దెల ప్రవీణ్, గోపాల్, బోడ కృష్ణయ్య, వెంకటయ్య, బాలకృష్ణ, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

40వ రోజుకు చేరిన గిరిజనుల దీక్షలు

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 19 : శంకర్‌పల్లి మండలం కొండకల్ తండా శివారులోని లంబాడ గిరిజనులకు సంబంధించిన 80 ఎకరాల బిలాదాకాల భూముల ఆక్రమణలపై చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 40వ రోజుకు చేరాయి. బుధవారం దీక్షలో పాల్గొన్న భూ బాధితులు మాట్లాడుతూ.. తమకు సంబంధించిన భూములను పలు రియల్ ఎస్టేట్ కంపెనీలు ఆక్రమించారని, తిరిగి అప్పగించే వరకు మా పోరాటం కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరారు. దీక్షలో రాంరెడ్డి, నవాజ్, నహీం ఖాన్, అశోక్, ప్రశాంత్, నవీన్‌రెడ్డి, రవి, శంకర్, బాబు, బాలు, శంకరమ్మ, రెడ్యా లక్ష్మణ్, గోపాల్, చందర్, మోహన్, లక్ష్మణ్, గోమా, బాల్‌రాజు, సుధాకర్, నర్సింహా చారి, మల్లేశ్, కొండకల్ మాజీ వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మర్రివాగు రాజు తదితరులు పాల్గొన్నారు.

డివిజనల్ సహాయ సంచాలకురాలిగా శోభారాణి

ఆమనగల్లు, ఫిబ్రవరి 19 : వ్యవసాయ ఆమనగల్లు డివిజనల్ సహాయ సంచాలకురాలిగా శోభారాణి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన ఆదిలక్ష్మి రాజేంద్రనగర్ రైతు శిక్షణా కేంద్రానికి బదిలీ అయ్యారు.

షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

చేవెళ్లటౌన్, ఫిబ్రవరి 19 : షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటన చేవెళ్లలో జరిగింది. వివరాలు.. చేవెళ్లకు చెందిన భాషిత్ ఇంట్లో ఒక్కసారిగా పొగ రావడంతో చుట్టుపక్కల వారు గమనించి అక్కడికి వెళ్లి చూడగా ఇంటికి తాళం వేసి ఉంది. వెంటనే ఇంటి యజమానికి తెలియజేశారు. ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో రూ.50వేల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు.

టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు

ఆమనగల్లు, ఫిబ్రవరి 19 : పట్టణంలోని సివిల్ సప్లై బియ్యం గోదాంలో బుధవారం టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖల అధికారులు సోదాలు నిర్వహించారు. మంగళవారం రాత్రి ఆమనగల్లులోని సివిల్ సప్లై గోదాం నుంచి లారీలో తలకొండపల్లి మండలం వెల్‌జాల్‌లోని ఓ రేషన్ దుకాణానికి బియ్యం తరలించడంపై టాస్క్ ఫోర్స్ ఏఎస్పీ గోపాలకృష్ణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ భాను తనిఖీలు నిర్వహించారు. ఈ విషయమై డీటీ భానును అడుగగా వెల్‌జాల్‌కు బియ్యం తరలించిన ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు తనిఖీ చేశామన్నారు. గురువారం మరోసారి తనిఖీలు చేయాల్సి ఉందని, ఈ వివరాలను టాస్క్‌ఫోర్స్ ఏఎస్పీ గోపాలకృష్ణను అడగాలని తెలిపారు. గోపాలకృష్ణతో ఫోన్‌లో మాట్లాడగా గోదాంలో ఏమి తేడా లేదని ఆమనగల్లు ఒకటో నంబర్ రేషన్ దుకాణాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. సోదాల్లో ఆమనగల్లు ఆర్ఐలు చెన్నకేశవులు, సంపత్ ఉన్నారు.

మహిళ మృతి

కేశంపేట, ఫిబ్రవరి 19 : మండల కేంద్రానికి చెందిన గంజాయి జంగమ్మ (70) బుధవారం గ్రామంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు వచ్చి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందింది. మృతదేహాన్ని సీఐ నరహరి పరిశీలించారు.

శివాజీ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

- గ్రామాల్లో జయంతి వేడుకలు
- నివాళులర్పించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, నాయకులు, ఉపాధ్యాయులు

షాద్‌నగర్‌టౌన్/షాద్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ జీవన, పోరాట స్ఫూర్తి అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శనీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శివాజీ జయంతి సందర్భంగా షాద్‌నగర్ మున్సిపాలిటీ కాలేజీ రోడ్డులోని శివాజీ విగ్రహానికి అరె కటిక సంఘం నాయకులతో కలిసి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బస్వం, కృష్ణారెడ్డి, యాదగిరి, కృష్ణ, ప్రదీప్, అరె కటిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

శివాజీ స్ఫూర్తితో ముందుకుసాగాలి

యువత ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో ముందుకుసాగాలని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మున్సిపాలిటీ కాలేజీ రోడ్డులోని శివాజీ విగ్రహానికి మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్, విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర నాయకుడు బండారి రమేశ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి, హిందూ వాహిని నాయకుడు చట్ల వెంకటేశ్, అరె కటిక సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో అరె కటిక సంఘం నాయకులు, నాయకులు, యువత పాల్గొన్నారు. పట్టణంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

శివాజీ జీవితం స్ఫూర్తి దాయకం

చేవెళ్ల రూరల్ : మరాఠా యోధుడు, ధర్మ పరిరక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం భావితరానికి స్ఫూర్తిదాయకమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధి బుల్కాపూర్ వార్డులోని శివాజీ విగ్రహానికి ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అలాగే రావులపల్లిలో శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు.

ఆమనగల్లు : నివాళులర్పిస్తున్న నాయకులు



షాబాద్ : శివాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

షాద్‌నగర్‌టౌన్ : ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద బైకు ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

పెద్దఅంబర్‌పేటలో..

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఛత్రపతి శివాజీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. తట్టిఅన్నారం, తారామతిపేట తదితర పలుచోట్ల శివాజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

షాబాద్‌లో..

షాబాద్ : మండల పరిధిలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్దార్‌నగర్, నాగరగూడ, షాబాద్ గ్రామాల్లో యువకులు, నాయకులు ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలర్పించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, ముఖ్య వక్తలు భాస్కరయోగి, ఆమోఘ దేశపతి శివానందస్వామి, ఆయా గ్రామాల నాయకులు, బజరంగ్‌దళ్ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు : అరెకటిక మండల సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సుభాశ్, యాదిలాల్, రాము, శ్రీకాంత్ సింగ్, శ్రీనివాస్, యాదిలాల్, నిరంజన్, శ్రీను, రమేశ్, అమర్, శంకర్, సుమన్, కుమార్, శ్రీను, శ్రీధర్, పాతకోట శ్రీశైలం, శివ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం : మండల పరిధిలోని దండుమైలారంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటేశ్, రామకృష్ణ, లింగయ్య, నివేదిత, సులోచన, సుజాత, రమణ, రమేశ్, అనిత, పుణ్యవతి, రామేశ్వరి, సురేశ్‌బాబు తదితరులున్నారు.

మాడ్గులలో..

మాడ్గుల : మండల పరిధిలోని ఆర్కపల్లి, ఇర్విన్ గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రామదాసు, గిరి, దండు శ్రీను, భూపేశ్‌చారి, ఆశోక్, సైదులు, వెంకటయ్య గౌడ్, రాజు రెడ్డి, హరిశ్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్ : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఛత్రపతి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పవన్, వీరయ్య, మహేశ్, శ్రీకాంత్, మురళీ, అశోక్‌రెడ్డి, పవన్, విజయ్, మహేందర్‌రెడ్డి, అర్జున్, తరుణ్, సాయి, ప్రవీన్, ఉమేశ్, శివ, నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌టౌన్ : ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

చేవెళ్ల రూరల్ : బుల్కాపూర్‌లోని శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్‌లో..

మొయినాబాద్ : మండల పరిధిలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్‌రెడ్డి, గణేశ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, యాదయ్య, జనార్దన్, శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీరాములు, ప్రశాంత్‌గౌడ్, పాండుయాదవ్, విజయ్‌గౌడ్, ఈగ సాయిరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, నారాయణరెడ్డి, కరన్, సాయియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో..

కొత్తూరు : మండల పరిధిలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శేఖర్‌గౌడ్, నరేశ్‌చారి, సందీప్‌సింగ్, ఉదయ్,సుమన్ రాంజీ, మంగళి నరేశ్, హర్ష, శ్రీను, రాజు పాల్గొన్నారు.

కేశంపేటలో..

కేశంపేట : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఛత్రపతి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాపిరెడ్డిగూడలో కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో విష్ణువర్ధన్‌రెడ్డి, సుదర్శన్, శంకర్, పర్వతాలు, టిల్లు, పవన్, ప్రసాద్, లక్ష్మీప్రసన్న, రాఘవేందర్, శ్రీకాంత్, బాల్‌రాజ్, మాధవులు, వేణు, ఆంజనేయులు, శ్రీకాంత్, శివ, యాదయ్య, శ్రీను, మల్లేశ్, ప్రభాకర్, మల్లేశ్, ఆనంద్, మహేశ్, శ్యాం, పర్వతాలు, కార్తీక్, శివ, రమేశ్, వెంకటేశ్, జగన్, రవి, ఆనంద్, విష్ణు, కృష్ణ, పురుషోత్తం, నరేష్, ప్రవీణ్, రూపేశ్ తదితరులు పాల్గొన్నారు.

యాచారంలో..

యాచారం : మండల పరిధిలో ఛత్రపతి శివాజీ